# సంబురంగా..

- అంబరాన్నంటిన రాష్ట్ర అవతరణ వేడుకలు
- వాడవాడలా రెపరెపలాడిన మువ్వన్నెల జెండా

తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవాన్ని సోమవారం నాగర్‌కర్నూల్ జిల్లావ్యాప్తంగా ఘనంగా జరుపుకొన్నారు. ఈ సందర్భంగా వాడవాడలో జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి వేడుకలను సంబురంగా నిర్వహించారు. రాష్ట్ర అవతరణ వేడుకల్లో రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షుడు చిన్నారెడ్డి, ఎమ్మెల్యేలు రాజేశ్‌రెడ్డి, వంశీకృష్ణ, కశిరెడ్డి నారాయణరెడ్డి పాల్గొని జాతీయ పతాకానికి సెల్యూట్ చేశారు. అదేవిధంగా అమరవీరుల స్తూపం వద్ద నివాళులర్పించారు. కలెక్టరేట్‌లో కలెక్టర్ సంతోష్, పోలీసు కార్యాలయంలో ఎస్పీ గైక్వాడ్ వైభవ్ రఘునాథ్ త్రివర్ణ పతాకాన్ని ఆవిష్కరించారు. అలాగే ప్రభుత్వ కార్యాలయాలు, విద్యాసంస్థలు, గ్రామపంచాయతీల్లో ప్రజాప్రతినిధులు, అధికారులు, బీఆర్‌ఎస్ నాయకులు జాతీయ పతాకం ఆవిష్కరించి రాష్ట్ర అవతరణ వేడుకలను కనుల పండువగా నిర్వహించారు.

- నెట్‌వర్క్, జూన్ 2, (నమస్తే తెలంగాణ)



నాగర్‌కర్నూల్ : జెండాకు సెల్యూట్ చేస్తున్న చిన్నారెడ్డి, కలెక్టర్ సంతోష్, ఎమ్మెల్యే రాజేశ్‌రెడ్డి, ఎస్పీ గైక్వాడ్ వైభవ్ రఘునాథ్

## తెలంగాణ రాష్ట్రాన్ని విచ్ఛిన్నం చేశారు

- పదేళ్ల టీఆర్‌ఎస్ పాలనలో ఎంతో అభివృద్ధి
- రెండేళ్ల కాంగ్రెస్ హయాంలో భ్రష్టు పట్టించారు
- మాజీ ఎమ్మెల్యే మర్రి జనార్దన్‌రెడ్డి

నాగర్‌కర్నూల్/నాగర్‌కర్నూల్‌టౌన్/నాగర్‌కర్నూల్ రూరల్/తిమ్మాజిపేట, జూన్ 2: పదేళ్ల బీఆర్‌ఎస్ కాలంలో ఎంతో అభివృద్ధి దశలో ఉన్న తెలంగాణ రాష్ట్రాన్ని కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన రెండేళ్ల కాలంలోనే రేవంత్‌రెడ్డి భ్రష్టు పట్టించారని నాగర్‌కర్నూల్ మాజీ ఎమ్మెల్యే మర్రి జనార్దన్‌రెడ్డి అన్నారు. సోమవారం తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా జిల్లా కేంద్రంలోని బీఆర్‌ఎస్ పార్టీ కార్యాలయంలో నాయకులు, కార్యకర్తల సమక్షంలో అవతరణ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ముందుగా తెలంగాణ తల్లి విగ్రహానికి, ప్రొఫెసర్ జయశంకర్ చిత్రపటాలకు పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం కార్యాలయ ఆవరణలో పార్టీ జెండాను, మువ్వన్నెల జెండాలను మాజీ ఎమ్మెల్యే మర్రి జనార్దన్‌రెడ్డి ఎగరవేశారు. అనంతరం మాట్లాడుతూ రాష్ట్రాన్ని సాధించుకున్న తర్వాత బంగారు తెలంగాణ దిశగా అడుగులు వేస్తున్న క్రమంలో కాంగ్రెస్ అధికారంలో వచ్చి రాష్ట్రంలో అభివృద్ధి లేకుండా చేశారన్నారు. కాంగ్రెస్ ఇచ్చిన ఆరు గ్యారంటీల తోపాటు ఇచ్చిన హామీలన్నింటిని అమలు చేసేదాకా ప్రశ్నించాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు.



నాగర్‌కర్నూల్ : తెలంగాణ తల్లి విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న మర్రి జనార్దన్‌రెడ్డి

### బాధిత కుటుంబాలకు పరామర్శ

బీఆర్‌ఎస్ కోసం పని చేస్తున్న ప్రతి కార్యకర్త కుటుంబానికి పార్టీ అండగా ఉంటుందని మాజీ ఎమ్మెల్యే మర్రి జనార్దన్‌రెడ్డి అన్నారు. పార్టీలో పనిచేస్తూ పార్టీ సభ్యత్వం పొందిన కార్యకర్తలు ప్రమాదవశాత్తు మరణిస్తే ఆ కార్యకర్త కుటుంబాన్ని ఆదుకునేందుకు రూ.2లక్షల బీమా సౌకర్యాన్ని కల్పించిందన్నారు. ఇందులో భాగంగానే బిజినేపల్లి మండలం పాలెం గ్రామంలో ఇటీవల రోడ్డు ప్రమాదంలో మరణించిన కార్యకర్త శ్రీనివాసులు కుటుంబానికి పార్టీ నుంచి మంజూరైన రూ.2లక్షల చెక్కును అందజేశారు. అదేవిధంగా నాగర్‌కర్నూల్ మండలం మంతటి గ్రామానికి చెందిన బీఆర్‌ఎస్ పార్టీ కార్యకర్త కతాల్ ఆదివారం జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతి చెందాడు. విషయం తెలుసుకున్న మాజీ ఎమ్మెల్యే మర్రి సోమవారం నాగర్‌కర్నూల్ జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ దవాఖానలో కార్యకర్త మృతదేహాన్ని పరిశీలించి కుటుంబ సభ్యులను ఓదార్చారు. అలాగే నాగర్‌కర్నూల్ మండలంలోని తూడుకుర్తి గ్రామానికి చెందిన బీఆర్‌ఎస్ యువ నాయకుడు విజేందర్ తల్లి ఇటీవల స్వగ్రామంలో చనిపోయారు. విషయం తెలుసుకున్న మాజీ ఎమ్మెల్యే మర్రి సోమవారం తూడుకుర్తికి వెళ్లి విజేందర్ కుటుంబ సభ్యులను పరామర్శించి, తల్లి మృతిపట్ల ప్రగాఢ సంతాపాన్ని వ్యక్తపరిచారు. తిమ్మాజిపేట మండలం ఆవంచ గ్రామానికి చెందిన బీఆర్‌ఎస్ నాయకుడు నిస్సార్ తండ్రి ఖయ్యూం ఇటీవల మృతి చెందగా కుటుంబ సభ్యులను మాజీ ఎమ్మెల్యే మర్రి పరామర్శించారు. మాజీ ఎమ్మెల్యే వెంట బీఆర్‌ఎస్ మండలాధ్యక్షుడు జోగు ప్రదీప్, మండల పరిషత్ అధ్యక్షుడు నర్సింహారెడ్డి, మాజీ ఎంపీపీ రవీంద్రనాథ్ రెడ్డి, మాజీ సర్పంచ్ వేణుగోపాల్ గౌడ్, నాయకులు ఉన్నారు.



అచ్చంపేటరూరల్ : అంబేద్కర్ ప్రజా భవన్‌లో..



అచ్చంపేట: జెండావిష్కరణలో పాల్గొన్న బీఆర్‌ఎస్ నేతలు



కొల్లాపూర్ రూరల్ : కొల్లాపూర్‌లో బీఆర్‌ఎస్ నాయకులు



కల్వకుర్తి రూరల్ : కల్వకుర్తి ఎంపీడీవో కార్యాలయం వద్ద పతాకావిష్కరణలో ఆర్డీవో అధికారులు



వెల్దండ : రెవెన్యూ కార్యాలయం వద్ద జెండా వందనం చేస్తున్న తాసీల్దార్, అధికారులు







1. అమ్రాబాద్ : మన్ననూర్ గిరిజన సహకార సంస్థ ఆవరణలో..

2. దోమలపెంట : తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకల్లో పాల్గొన్న బీఆర్‌ఎస్ నాయకులు

3. లింగాల : పోలీస్‌స్టేషన్ ఆవరణలో జాతీయ జెండాను ఎగరవేస్తున్న ఎస్సై వెంకటేశ్వర్లుగౌడ్



కల్వకుర్తి : అమరవీరుల స్తూపం వద్ద నివాళులర్పిస్తున్న బీఆర్‌ఎస్ నాయకులు



పెంట్లవెల్లి : రెవెన్యూ కార్యాలయం వద్ద జెండాసెల్యూట్ చేస్తున్న తాసీల్దార్ విజయసింహ



పెద్దకొత్తపల్లిలో..



కోడేరు : విండో కార్యాలయం వద్ద జెండా ఎగురవేస్తున్న చైర్మన్ చిన్నారెడ్డి



చారకొండలో కేక్‌కట్ చేస్తున్న బీఆర్‌ఎస్ నాయకులు



వంగూరు : జెండాను ఆవిష్కరిస్తున్న తాసీల్దార్ మురళీమోహన్



తాడూరు ఎంపీడీవో కార్యాలయం వద్ద ఎంపీడీవో ఆంజనేయులు



తిమ్మాజిపేట : బీఆర్‌ఎస్ కార్యాలయం వద్ద..



నాగర్‌కర్నూల్ రూరల్ : బీఎస్పీ నాయకులు



నాగర్‌కర్నూల్‌టౌన్ : విశ్రాంత ఉద్యోగుల ఆధ్వర్యంలో..

## రోడ్డు ప్రమాదంలో వ్యక్తి దుర్మరణం

చారకొండ, జూన్ 2 : ముందు వెళ్తున్న బైక్‌ను వెనుక నుంచి మరో బైక్ ఢీకొట్టడంతో ఓ వ్యక్తి దుర్మరణం చెందిన ఘటన మండలంలో సోమవారం రాత్రి చోటు చేసుకున్నది. ఎస్సై శంషొద్దీన్ కథనం మేరకు నల్లగొండ జిల్లా డిండి మండలంలోని ఎల్లా రెడ్డిపల్లి బావిగేటుకు చెందిన మామిళ్ల ముత్తయ్య యాదవ్(40) స్వగ్రామం నుంచి చారకొండకు బైక్‌పై వస్తున్నాడు. ఈ క్రమంలో ముందుగా వెళ్తున్న వాయిల్‌కోల్ గ్రామానికి చెందిన చిన్నయ్య తన బైక్‌లో పెట్రోల్ అయిపోవడంతో రోడ్డు పక్క నుంచి నెట్టుకొని వెళ్తున్న క్రమంలో ముత్తయ్య వెనుక నుంచి బైక్ ఢీకొట్టాడు. దీంతో ముత్తయ్యకు తలకు బలమైన గాయాలై అక్కడికక్కడే మృతి చెందాడు. మృతుడికి భార్య లక్ష్మమ్మతో పాటు ముగ్గురు ఆడపిల్లలు, కుమారుడు ఉన్నాడు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం కల్వకుర్తి ప్రభుత్వ దవాఖానకు తరలించారు. ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై చెప్పారు.

## డ్రంకెన్ డ్రైవ్‌లో వ్యక్తికి జైలు శిక్ష

కల్వకుర్తి రూరల్, జూన్ 2 : డ్రంకెన్ డ్రైవ్ టెస్ట్‌లో పట్టుబడిన వ్యక్తికి కల్వకుర్తి కోర్టు న్యాయమూర్తి కావ్య రూ.100 జరిమానాతో పాటు 2రోజులపాటు జైలు శిక్షను విధించినట్లు కల్వకుర్తి ఎస్సై మాధవరెడ్డి సోమవారం తెలిపారు. కల్వకుర్తి పట్టణంలో నిర్వహించిన వాహనాల తనిఖీలో నల్లగొండ జిల్లా పెద్దూర్ మండలం హజారీగూడకి చెందిన షేక్‌గౌస్‌కు రూ.100జరిమానాతో పాటు 48గంటలు జైలు శిక్షను విధించారు. వాహనదారులు మద్యం తాగి వాహనాలు నడపొద్దని ఎస్సై పేర్కొన్నారు.

## వ్యక్తి అదృశ్యం

ఊర్కొండ, జూన్ 2 : వ్యక్తి అదృశ్యమైన ఘటన మండలంలోని రాచాలపల్లి గ్రామాలో చోటు చేసుకున్నది. ఎస్సై కృష్ణదేవ కథనం మేరకు మండలంలోని రాచాలపల్లికి చెందిన మాడుగుల వెంకటేశ్ గురువారం నుంచి కనిపించడంలేదు. దీంతో అతని భార్యా స్థానిక పోలీస్ స్టేషన్‌లో సోమవారం ఫిర్యాదు చేయగా ఈ మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

## మేకలు చోరీ

ఊర్కొండ, జూన్ 2 : మేకలు చోరీకి గురైన ఘటన మండలంలోని రాంరెడ్డిపల్లిలో ఆదివారం చోటు చేసుకున్నది. ఎస్సై కృష్ణదేవ కథనం మేరకు మండలంలోని రాంరెడ్డిపల్లికి చెందిన అనంత రాములుకు చెందిన 9మేకలను తన ఇంటి ముందు రాత్రి 7గంటలకు కట్టేసి ఇంట్లో పడుకున్నారు. సోమవారం ఉదయం నిద్రా లేచి చూసేసరికి మేకలు కనిపించకపోవడంతో గ్రామంలో వెతికినా దొరకపోవడంతో బాధితుడు సోమవారం పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసినట్లు ఎస్సై తెలిపారు. మేకల విలువ దాదాపు రూ.లక్ష ఉంటుందన్నారు.

## గురుకులాల సెక్రటరీ దిష్టిబొమ్మ దహనం



దిష్టిబొమ్మ దహనం చేస్తున్న అంబేద్కర్ సంఘం నాయకులు

అచ్చంపేట, జూన్ 2: తెలంగాణ గురుకులాల సెక్రటరీ అలుగు వర్షిణి దిష్టిబొమ్మను సోమవారం అచ్చంపేటలో అంబేద్కర్ సంఘం ఆధ్వర్యంలో దహనం చేశారు. గురుకులాల్లో చదువుతున్న విద్యార్థులు మరుగుదొడ్లు శుభ్రం చేసుకోవాలని బహిరంగంగా చెప్పడం పేద విద్యార్థులను అవమానించడమేనని పేర్కొన్నారు. గురుకులాల్లో చదువుతున్న ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ విద్యార్థులను దృష్టిలో పెట్టుకోని సెక్రటరీ ఇలాంటి పనికిమాలిన ఆదేశాలు ఇవ్వడం సరైందికాదన్నారు. దళిత ఎమ్మెల్యేలు, ఎంపీలు, ఆమెను గురుకులాల సెక్రటరీ బాధ్యతల నుంచి తొలగించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో అంబేద్కర్ సంఘం నాయకులు శ్రీశైలం, ఆనంద్, విజయ్‌కుమార్, పర్వతాలు, ఎల్లస్వామి, రాములు, సుధాకర్, పాండు, మైబు పాల్గొన్నారు.

## అండర్ 23 క్రికెట్ జట్టుకు నాగర్‌కర్నూల్ క్రీడాకారులు



అండర్ 23 జట్టుకు ఎంపికైన క్రీడకారులు

నాగర్ కర్నూల్ రూరల్, జూన్ 2 : మహబూబ్‌నగర్ క్రికెట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లా అండర్ 23 క్రికెట్ జట్టుకు నిర్వహించిన ప్రాబబుల్స్‌లో జిల్లాకు చెందిన ఏడుగురు ఎంపికైనట్లు నాగర్‌కర్నూల్ ఇన్‌చార్జిలు మహమూద్ మోసిన్, సతీశ్ తెలిపారు. హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించనున్న రాష్ట్రస్థాయి జట్టు ఎంపికకు గానూ ఉమ్మడి మహబూబ్‌నగర్ జల్లాలో 2డే లీగ్ మ్యాచ్‌లు నిర్వహించారు. ఉమ్మడి జిల్లాలోని ఇతర జిల్లాల జట్ల మధ్య నిర్వహించిన పోటీల్లో ప్రతిభ కనబరిచిన వారిలో ఉమ్మడి మహబూబ్‌నగర్ జట్టు కోసం నిర్వహించిన ప్రాబబుల్స్‌లో నాగర్‌కర్నూల్ జిల్లా జట్టు నుంచి ఏడుగురు ఎంపికయ్యారు. వారిలో కేతేశ్వర్, చరణ్, రామ్‌చరణ్, జశ్వంత్, గగన్, రాఖీ, చైతన్య అను క్రీడాకారులు అండర్ 23 విభాగంలో ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లా జట్టుకు ఎంపికయ్యారు. ఎంపికైన వారు ఈనెల 9 నుంచి 11వ తేదీ వరకు నిర్వహించే పోటీల్లో ప్రతిభ కనబరిచిన వారిని ఎంపిక చేసి, తుది జట్టుకు పంపిస్తారని తెలిపారు.

### రాష్ట్రస్థాయిలో సత్తాచాటిన క్రీడాకారులు

కల్వకుర్తి రూరల్, జూన్ 2 : ఆదివారం హైదరాబాద్ జింఖానా గ్రౌండ్‌లో జరిగిన 11వ రాష్ట్రస్థాయి అథ్లెటిక్స్ పోటీల్లో జిల్లా క్రీడాకారులు తమ సత్తాను చాటి పతకాలు సాధించారు. నాగర్‌కర్నూల్ జిల్లా అథ్లెటిక్స్ అసోసియేషన్ అధ్యక్షుడు విజేందర్ యాదవ్, ప్రధాన కార్యదర్శి డాక్టర్ స్వాముల ఆధ్వర్యంలో 25మంది క్రీడాకారులు పాల్గొన్నారు. వారిలో అభినవ్‌రెడ్డి, శివరామకృష్ణ, శ్రీ చైతన్య, కిరణ్యలు ఆయా క్రీడల్లో 5పతకాలు సాధించినట్లు అథ్లెటిక్స్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి డాక్టర్ స్వాములు తెలిపారు. పతకాలు సాధించిన క్రీడాకారులను అంతర్జాతీయ క్రీడాకారిణి లావణ్యరెడ్డి సీనియర్ క్రీడాకారుడు గోకమల్ల రాజులు అభినందించారు.

### తైక్వాండో పోటీల్లో..

బిజినేపల్లి, జూన్ 2 : మే31, జూన్1వ తేదీన ఘట్‌కేసర్‌లో జరిగిన తైక్వాండో కరాటే పోటీల్లో బిజినేపల్లి విద్యార్థులు ప్రతిభ కనబరిచారు. ప్రధానంగా వట్టెం, బిజినేపల్లి, మంగనూర్ గ్రామానికి చెందిన 14మంది విద్యార్థులు పాల్గొనగా ఆరుగురు విద్యార్థులు సిల్వర్, బ్రాంచ్ మెడల్‌ను సాధించారు. మెడల్ సాధించిన వారిలో జశ్వంతి, సంధ్య, పరమేశ్వరి, జయశ్రీ, యాష్మీ, దేవీప్రియలు ఉన్నారు. సిల్వర్ మెడల్స్ సాధించిన విద్యార్థులకు రాష్ట్ర తైక్వాండో మాస్టర్ శ్రీహరి, జిల్లా కార్యదర్శి శేఖర్ అభినందించారు.

## మాజీ మంత్రి హరీశ్‌రావును కలిసిన నాయకులు



హైదరాబాద్‌లో హరీశ్‌రావును కలిసిన బీఆర్‌ఎస్ నాయకులు

అచ్చంపేటరూరల్, జూన్ 2 : హైదరాబాద్‌లోని కోకపేట్ నివాసంలో స్థానిక బీఆర్‌ఎస్ నాయకులు సోమవారం మాజీ మంత్రి తన్నీరు హరీశ్‌రావును మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా పుష్పగుచ్ఛం అందించి ముందస్తుగా జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా కేట్‌కట్ చేసి జన్మదిన వేడుకలను జరుపుకొన్నారు. హరీశ్‌రావును కలిసిన వారిలో నల్లమల బీఆర్‌ఎస్ నాయకులు, మాజీ జెడ్పీటీసీ రాంబాబునాయక్, కౌన్సిలర్లు శివ, రమేశ్ రావు, బీఆర్‌ఎస్ యువజన విభాగం నియోజకవర్గ అధ్యక్షుడు కొర్ర వంశీనాయక్, నాయకులు సుల్తాన్, రాజేశ్, ఖలీల్, చోటు ఉన్నారు.

## కూలిన ఇంటి పై కప్పు.. తప్పిన ప్రమాదం

- అప్రమత్తంగా ఉండాలంటున్న రెవెన్యూ అధికారులు



కూలిపడిన ఇంటిపై కప్పు

పెంట్లవెల్లి, జూన్ 2 : ఇటీవల కురిసిన వర్షాలకు గోప్లాపురం గ్రామానికి చెందిన మేకల శివకుమార్ ఇల్లు సోమవారం మట్టమైంది. ఆ సమయంలో ఇంట్లో ఎవ్వరు లేకపోవడంతో పెద్ద ప్రమాదం తప్పింది. దీంతో ఇంట్లో ఉన్న నిత్యావసర సరుకుల తోపాటు గ్యాస్ సీలిండర్, 4క్వింటాల బియ్యం ధ్వంసమయ్యాయి. దాదాపు రూ.లక్ష మేర ఆస్థి నష్టం వాటిలినట్లు బాధితుడు తెలిపారు. బాధిత కుటుంబాన్ని ప్రభుత్వ పరంగా ఆదుకోవాలని పెంట్లవెల్లి వాసులు కోరారు.

### ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

ఇటీవల కురుస్తున్న అకాల వర్షాల పట్ల మండలంలోని వివిధ గ్రామాల్లో పాడుబడిన పాత ఇండ్లలో నివసించే ప్రజలు అప్రమత్తంగా ఉండాలని తాసీల్దార్ విజయసింహా అన్నారు. పూర్వకాలంనాటి మట్టి మిద్దె ఇండ్లలో అసలు నివసించొద్దని తాసీల్దార్ సూచించారు. శివకుమార్ చెందిన కూలిపడిన ఇంటిని మంగళవారం పరిశీలించి ప్రభుత్వ నిబంధనల మేరకుచర్యలు తీసుకుంటామన్నారు.

## చోరీ కేసులో జైలు శిక్ష

కల్వకుర్తి రూరల్, జూన్ 2 : కల్వకుర్తి పట్టణంలోని వైన్స్ షాపు చోరీ కేసులో ముగ్గురు నిందితులకు 4నెలల సాధారణ జైలు శిక్షను కల్వకుర్తి మెజిస్ట్రేట్ కావ్య విధించినట్లు కల్వకుర్తి ఎస్సై మాధవరెడ్డి సోమవారం తెలిపారు. మే 2023లో కల్వకుర్తి వైన్స్ షాపు తాళాలు విరగొట్టి రూ.5వేల నగదు, మద్యం సీసలను దొంగిలించారని శ్రీశైలం ఫిర్యాదు చేశాడు. ఈ మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేసి కల్వకుర్తికి చెందిన శివప్రసాద్, శంకర్, రంగప్పలకు నాలుగు నెలల సాధారణ జైలుశిక్ష విధించినట్లు ఎస్సై వెల్లడించారు.

## నకిలీవి విక్రయిస్తే చర్యలు

లింగాల, జూన్ 2 : వానకాలం సాగుకు రైతులకు నకిలీ విత్తనాలు విక్రయిస్తే చర్యలు తప్పవని ఎస్సై వెంకటేశ్వర్లుగౌడ్ అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని మండల వ్యవసాయాధికారి అనిల్‌తో కలిసి ఆయా ఫర్టిలైజర్ దుకాణాలను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా విత్తనాలు కొన్న రైతులకు రశీదులను ఇవ్వాలని ఆదేశించారు. కార్యక్రమంలో సిబ్బంది పాల్గొన్నారు.